teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 231 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 25 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలు విడుదల

జాతీయ స్థాయిలో కేరళ విద్యార్థుల ప్రభంజనం

మహిళా విభాగంలోనూ సత్తా



7



## కేరళంగా రాష్ట్రం పేరు మార్పుకు ఆమోదం

రైల్వే, విమానయాన రంగాలకు భారీ కేటాయింపులు

రూ. 9,072 కోట్లతో మూడు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులు

ఈ మేరకు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

.. వివరాలు 6లో




## సీబీఎస్ఈ పరీక్షల వేళ పాఠశాలలకు స్ట్రాంగ్ వార్నింగ్"

క్వశ్చన్ పేపర్ పేరిట హడావుడి చేస్తే చర్యలు తప్పవు

ప్రచారం కోసం పాకులాడితే విపత్తే




.. వివరాలు 6లో



# తెలంగాణపై అల్పపీడన ప్రభావం

## మరో రెండు రోజులు వర్షాలు





### 23 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

గంటకు 30 నుండి 40 కి.మీ వేగంతో గాలులు

అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచన

తెలంగాణలో సోమవారం నుంచి పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి, అల్పపీడం కారణంగామరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఫిబ్రవరి 24న దాదాపు 23 జిల్లాలకు వర్ష సూచన చేసింది. తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలతో పాటు ఈదురుగాలుల తీవ్రత గంటకు 30 నుండి 40 కిలో మీటర్లు ఉండే అవకాశం ఉందని తెలిపింది.

## చిన్న పత్రికల మనుగడకు ఎంపానెల్‌మెంట్ గ్రహణం

అర్హతలున్నా అందని గుర్తింపు

అగాధంలో పబ్లిషర్ల భవిష్యత్తు




## గూగుల్ సెర్చ్‌లో అగ్రస్థానంలో ఉన్న లింక్‌లన్నీ నిజం కావు

సైబర్ ఉచ్చుపై సిపి సజ్జనార్ సీరియస్ అలర్ట్



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర కమిషనర్ సజ్జనార్ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేస్తూ మరో అలర్ట్ జారీ చేశారు. గూగుల్ వంటి సెర్చ్ ఇంజన్లలో మనం ఏదైనా వెతికినప్పుడు మొదట కనిపించే వెబ్‌సైట్లు

మిగతా 2 లో

## రేషన్ బియ్యం అక్రమాలపై ఉక్కుపాదం

డీలర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా విజిలెన్స్ నిఘా

నెలకు రెండుసార్లు రేషన్ షాపులు, గోదాముల్లో తనిఖీలు



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24(తీన్మార్ న్యూస్): రేషన్‌బియ్యం పక్కదారి పట్టకుండా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిఘా పెట్టింది. ప్రతి నెలలో రెండు పర్యాయాలు రేషన్‌దుకాణాలు, గోదాములు తనిఖీ చేసేందుకు విజిలెన్స్ ప్లాన్‌చేస్తోంది. ఇతర రాష్ట్రాలకు పీడీఎస్‌రైస్‌చేరవేసే దళారులకు సహకరించే డీలర్లపై డేగ కన్ను వేసింది. తనిఖీలో బయటపడితే వారి డీలర్‌షిప్ రద్దు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. గత ఏడాది కాలంలో సుమారు 1500 క్వింటాళ్ల రేషన్‌బియ్యం విజిలెన్స్ తనిఖీలో పట్టుబడింది. దీంతో దీని వెనుక

మిగతా 2 లో



06

## అసెంబ్లీలో తేల్చుకుందాం

మైక్ కట్ చేయకుండా చర్చకు రెడీయా..?

రేవంత్ సవాల్‌ను స్వీకరించిన హరీష్ రావు

## చిప్పకూడు తినే రోజు దగ్గర్లోనే ఉంది



06

జైలు వద్ద కేటీఆర్ సంచలన హెచ్చరిక

బాల్క సుమన్‌కు కేటీఆర్ భరోసా

## జల జగడాలకు చర్చలే పరిష్కారం



స్నేహపూర్వక పరిష్కారానికి సీఎం మొగ్గు

కృష్ణా, గోదావరి నీటి వాటాపై సీఎం కీలక ప్రకటన

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా నెలకొన్న కృష్ణా, గోదావరి జలాల పంపిణీ అంశాలు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి. జల సాధనలో ఘర్షణల

మిగతా 6 లో

## మావోయిస్టు పార్టీకి భారీ షాక్




- తెలంగాణలో ఉద్యమం క్లోజ్
- డీజీపీ ముందు లొంగిపోయిన నలుగురు అగ్రనేతలు
- రూ. 90 లక్షల రివార్డు అందజేత
- మిగిలిన వారు లొంగిపోవాలని పోలీసుల పిలుపు

# చిన్న పత్రికల మనుగడకు ఎంపానెల్‌మెంట్ గ్రహణం

## అర్హతలున్నా అందని గుర్తింపు

## అగాధంలో పబ్లిషర్ల భవిష్యత్తు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో చిన్న పత్రికల పరిస్థితి 'అడవిలో కాసిన వెన్నెల' చందంగా మారింది. క్షేత్రస్థాయిలో ప్రజా గొంతుకగా నిలుస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న చిన్న పత్రికల పట్ల ప్రభుత్వం మరియు సమాచార శాఖ అనుసరిస్తున్న తీరు గొడ్డలి పెట్టుగా మారింది. సంవత్సరాలు గడుస్తున్నా కొత్త ఎంపానెల్‌మెంట్ ప్రక్రియ ముందుకు సాగకపోవడం, అర్హత ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్లు కల్పించకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా పబ్లిషర్ల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.




## కొత్త ఎంపానెల్‌మెంట్‌కు వీడని గ్రహణం

### ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ప్రక్రియ




రాష్ట్రంలో కొత్త ఎంపానెల్‌మెంట్ కోసం వందలాది చిన్న పత్రికలు దరఖాస్తు చేసుకుని ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు.

ప్రకటనల ఫలాలు: ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం లేక పబ్లిషర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. కేవలం పెద్ద పత్రికలకే ప్రాధాన్యత ఇస్తూ, చిన్న పత్రికల పొట్టకొట్టడం ఎంతవరకు ధర్మమని మేధావులు ప్రశ్నిస్తున్నారు. అప్పుల ఊబిలో పబ్లిషర్లు: సంస్థల నిర్వహణ భారం కావడం, ప్రింటింగ్ ఖర్చులు పెరగడం, ప్రభుత్వ మద్దతు లేకపోవడంతో పబ్లిషర్లు లక్షల రూపాయల అప్పుల్లో మునిగిపోతున్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీలో అన్యాయం





ప్రభుత్వ నిబంధనల (జీఓ) ప్రకారం అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేయాలి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది.

పోర్టల్‌లో ఆప్షన్లు మాయం: గతంలో ఉన్న 'ఆడ్ ఆర్గనైజేషన్ నేమ్' (ూాుఎ ాతీస్త్రుఅఅఓ్ఞఅశీఅ చీుఎవ) ఆప్షన్ ప్రస్తుతం వెబ్‌సైట్‌లో కనిపించకపోవడం వెనుక ఆంతర్యమేమిటి..?

**అర్హత ఉన్నా అప్లై చేసేది ఎలా?:**

జీఓ ప్రకారం రిజిస్ట్రేషన్ ఐన ప్రతీ ఎడిటర్ కి అక్క్రిడియేషన్ కార్డు జారీ చేయబడుతుంది అని స్పష్టంగా ఉన్నప్పటికీ అమలుకు నోచుకోలేదని ఎడిటర్స్ ఆగ్రహం చెందుతున్నారు. గతంలో ఉన్న ఆడ్ ఆర్గనైజేషన్ నేమ్' ద్వారా గందరగోళం లేకుండా దరఖాస్తు చేసే వాళ్ళని.. ఇప్పుడు పూర్తిగా




ప్రభుత్వం.. ఆందోళనలో పడేసిందని ఆవేదన చెందుతున్నారు. అర్హత ఉన్నా.. జీఓ స్పష్టంగా చెప్తున్నా.. దరఖాస్తు చేయడం ఎలా అనే సందేహంలో పడేయడం, ఇట్టి విషయంపై స్పష్టమైన సమాచారం కానీ ప్రకటన కానీ లేకపోవడం శాఖ అధికారుల పనితీరుపై ప్రశ్నర్థకంగా మారింది.




## మూడు నెలల గడువు ఎవరి కోసం?:


రెండు సంవత్సరాలనుండి అక్రిడిటేషన్ గడువును ప్రతీ మూడు నెలలకోసారి పొడిగిస్తూ పోవడమే తప్ప, కొత్త కార్డుల జారీపై అధికారులకు సోయి లేదా అని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి.

**చిన్న పత్రికలంటే ఎందుకంత చులకన?**

గ్రామ స్థాయి నుండి ఉమ్మడి జిల్లా స్థాయి వరకు ప్రజలతో మమేకమై పనిచేసేది చిన్న పత్రికలే. రాజకీయ సభలైనా, ప్రజా సమస్యలైనా క్షేత్రస్థాయిలో కవరేజ్ చేస్తూ ఇతర పెద్ద పత్రికలతో సమానంగా పనితీరు కనబరుస్తున్నా.. ప్రభుత్వం మాత్రం వివక్ష చూపుతోంది.

**గుర్తింపు లేని శ్రమ:**

ప్రభుత్వ అధికారిక గుర్తింపు లేకపోవడం వల్ల సమాజంలో గౌరవం తగ్గిపోతోందని, ఇది చిన్న పత్రికల మనుగడకు గొడ్డలి పెట్టుగా మారిందని పబ్లిషర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## న్యాయబద్ధమైన పాలన లేకపోతే.. తిరుగుబాటు తప్పదు!

రాజ్యాంగం కల్పించిన హక్కులను, జీవోల ద్వారా పొందిన అర్హతలను హరిస్తుంటే చిన్న పత్రికల యజమానులు ఊరుకునే పరిస్థితి లేదు. "+ూ ప్రకారం నియమాలు అమలు కాకపోవడం ఎవరి తప్పు?" అని పబ్లిషర్లు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వానికి సవినయ విన్నపం:**

"తెలంగాణ సమాచార శాఖ మంత్రి గారు వెంటనే జోక్యం చేసుకుని, పోర్టల్‌లో ఉన్న సాంకేతిక లోపాలను సరిచేయాలి. కొత్త ఎంపానెల్‌మెంట్ మరియు అక్రిడిటేషన్ల కోసం తక్షణమే ఆదేశాలు జారీ చేయాలి. చిన్న పత్రికలను ఆదుకుని, వాటికి అందాల్సిన ప్రకటనల వాటాను వెంటనే మంజూరు చేయాలి."తెలంగాణ చిన్నపత్రికల పబ్లిషర్స్ అండ్ ఎడిటర్స్

## తెలంగాణపై అల్పపీడన ప్రభావం



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సోమవారం నుంచి పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నాయి. బంగాళాఖాతంలో కొనసాగుతున్న ద్రోణి, అల్పపీడం కారణంగామరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశ ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఫిబ్రవరి 24న దాదాపు 23 జిల్లాలకు వర్ష సూచన చేసింది. తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలతో పాటు ఈదురుగాలుల తీవ్రత గంటకు 30 నుండి 40 కిలో మీటర్లు ఉండే అవకాశం ఉందని తెలిపింది. నేడు అదిలాబాద్, కొమరం భీమ్ అసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, మహబూబ్నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఉరుములు మెరుపులు ఈదురుగాళ్ల తీవ్రత ఉండే అవకాశం ఉండడంతో హెచ్చరికలు జారి చేసింది. రేపు నల్గొండ, నాగర్ కర్నూల్, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఆ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే ఛాన్స్ ఉందని వెల్లడించింది.

## గూగుల్ సెర్చ్‌లో అగ్రస్థానంలో "ఉన్న లింక్‌లన్నీ నిజం కావు"

మొదటి పేజీ తరువాయి

అన్నీ నిజమైనవి కావని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు అధునాతన ఎస్ఈఓ పద్ధతులు, పెయిడ్ యాడ్స్ ఉపయోగించి తమ నకిలీ వెబ్‌సైట్లను ముందు వరుసలో ఉంచుతున్నారు. వినియోగదారులు సాధారణంగా పైన కనిపించే లింక్‌లే నిజమైనవని నమ్మి క్లిక్ చేస్తారు. కానీ, ఆ నకిలీ సైట్లు అసలైన బ్యాంకు, ప్రభుత్వ పోర్టల్‌ను పోలి ఉండి, మీ వ్యక్తిగత వివరాలను దొంగిలిస్తాయి. ముఖ్యంగా కస్టమర్ కేర్ నంబర్లు, బ్యాంకింగ్ సేవలు, ఆన్‌లైన్ పేమెంట్లకు సంబంధించిన సమాచారం కోసం వెతికేవారు ఈ 'ట్రాప్'లో చిక్కుకుంటున్నారు. నకిలీ వెబ్‌సైట్‌లోకి ప్రవేశించగానే మీ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్, ఓటీపీ అడిగి, క్షణాల్లో మీ బ్యాంక్ ఖాతాను ఖాళీ చేస్తున్నారు. దీనిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ కూడా దీనిపై స్పందిస్తూ, స్పాన్సర్డ్ అని ఉన్న ప్రతి లింక్‌ను నమ్మవద్దని, వెబ్‌సైట్ అడ్రస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ లేదా www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. మోసం జరిగిన మొదటి గంటలోపే ఫిర్యాదు చేస్తే, పోగొట్టుకున్న సొమ్మును వెనక్కి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్లను నేరుగా టైప్ చేసి ఓపెన్ చేయడం, నమ్మకమైన యాప్స్ ద్వారా మాత్రమే లావాదేవీలు జరపడం ఉత్తమమని ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ తన ట్వీట్ చెప్పుకొచ్చారు.

## రేషన్ బియ్యం అక్రమాలపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి

ఉన్న శక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తోంది. రేషన్‌కార్డులు పేదలతోపాటు కోటీశ్వర్లు కూడా పొందడంతో వారంతా సన్నబియ్యం తీసుకోకుండా డీలర్లకే కిలో రూ. 15 చొప్పన అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డుల జాబితాలో సుమారు 8 నుంచి 9 లక్షల వరకు నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందిన వారు ఉన్నట్లు ఉన్నతాధికారులు గతంలోనే అంచనా వేసినప్పటికీ ప్రభుత్వం వాటి తొలగింపు దిశగా చర్యలు తీసుకోలేదు.

**తనిఖీలపై అత్యంత గోప్యత**

రేషన్‌దుకాణాలు, గోదాములు తనిఖీ చేసే వివరాలను అధికారులు గోప్యంగా ఉంచుతున్నారు. ముందుగా విజిలెన్స్‌బృందాలకు చెబితే సంబంధిత డీలర్లకు సమాచారం చేరవేస్తున్నారు. ఆఫీస్ నుంచి బయలుదేరే వరకు పక్కనే ఉన్న సిబ్బందికి కూడా తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నేరుగా డీలర్ల వద్దకు వెళ్లే వరకు ఎటువైపు వెళ్తున్నామో చెప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. బియ్యం పంపిణీలో తప్పిదాలను గుర్తించి కౌన్సిలింగ్‌ఇస్తున్నారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్‌స్టీఫెన్‌రవీంద్ర ఇటీవల హైదరాబాద్ బేగంపేట, బాగ్‌లింగంపల్లిలో తనిఖీలు చేసి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు విద్యార్థులకు సంబంధించి సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్నం భోజన పథకం, అంగన్‌వాడీలకు నాణ్యమైన బియ్యం పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

# విద్యుత్ సమస్యపై సానుకూలంగా స్పందించిన అధికారులు



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ 60 గజాల కాలనీలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండడంతో గత నెల కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. ఈ విషయంపై హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులు ఏ.ఈ మరియు డి.ఈ గార్లతో మాట్లాడి కాలనీ ఫేజ్--1లో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ , ఫేజ్--2లో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బౌరంపేట్ కాలనీ వాసులు ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. ప్రజల అవసరాలు మా ప్రాధాన్యం. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కె. యాదయ్య, నారాయణ, ఎన్. రమణ, శ్రీనివాస్, రాఘవేంద్ర, కె. మల్లేష్, డి. నాగేశ్వర్ రావు, ఉపేందర్ రెడ్డి, కిషోర్, కృష్ణ, ప్రసాద్ నాయక్, సాంబశివ రావు, ఎం. శ్రీను, ఎండీ. రషీద్, కె. జీవన్ రెడ్డి, డి. లక్ష్మణ్, దుర్గ ప్రసాద్, రేణుక, సిసిందెర్ రెడ్డి, నాగశేషు, దుర్గరావు, తిరుపతి రెడ్డి, కృష్ణ, హనుమాన్, సత్యనారాయణ, మహేష్, డిలేశ్వర్ రావు, రమణ నాయక్, ఎం. ప్రమిల, భారతి, రాణి, భాగ్యలక్ష్మి, ఎస్తరమ్మ, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్ ది బెస్ట్

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): 25వ తేది బుధవారం నుండి ప్రారంభంకానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఏదేని సలహాలు, సందేహాలకు అలాగే పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూము నంబర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

# అభయాంజనేయ స్వామి జాతరకు హాజరైన బడే నాగజ్యోతి



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ములుగు నియోజకవర్గం కన్నాయిగూడెం మండలం భూపతిపూర్ లో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి జాతర సందర్భంగా ఆలయకమిటీ వారి ఆహ్వానం మేరకు జాతరకు హాజరై మొక్కుచెల్లించుకున్న ములుగు నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హ అభయాంజనేయ స్వామి దీవెనలు నియోజకవర్గ ప్రజలందరి పై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కావేరి చిన్ని కృష్ణ, చర్ప కమల సమ్మయ్య,ఆలం రాంబాబు,మాజీ ఎంపీటీసీ మదరి రామయ్య, బెడిక రమేష్,జిల్లా నాయకులు మాచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేంద్ర, యూత్ అధ్యక్షులు నరేడ్ల అశోక్, గ్రామకమిటి అధ్యక్షులు సుమారికని సుధాకర్ నాయకులు జనగాం రవీందర్, పీర్ల భిక్షపతి, కేశవరావు, కావేరి నరసింహారావు, జనగాం లక్ష్మీపతి, దుర్గారావు, కల్వచర్ల నర్సింగరావు, సునారాకని వెంకటయ్య, దుర్గం వెంకటయ్య,బొగ్గుల శ్రీరామ్, తొంగలి, సుమన్, రామారావు బీ ఆర్ ఎస్ వీ నాయకులు దుర్గం రాజకుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# పదేళ్లలో చేసిందేమీ లేదు

**అభివృద్ధి పనుల్లో శూన్యం**

**అసత్య ప్రచారాల్లో ప్రథమం**

**బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు**



హనుమకొండ, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు.పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారు అని ఆయన అన్నారు. చేసిన పనులు లేకపోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోంది. పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు. వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా.. మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా.. అని సవాల్ విసిరారు. బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి దశ దాటలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. “ సలహాలు ఉంటే ఇవ్వండి. ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు అని అన్నారు. పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి.మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు రౌడీలు రాజ్యమేలుతారని. చదువుకున్న విజ్ఞవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, జిల్లా ఆర్ టి ఏ మెంబెర్ పల్లకొండ సతీష్,ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్, బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్, లక్ష్మారెడ్డి, నాయకులు నలుబోల సతీష్, సుగుణాకర్ రెడ్డి, తడుక సుమన్, పున్నం, నాగరాజు, కుమారస్వామి పాల్గొన్నారు.

# ఇసుక స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, టిజి ఎండిసి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, కొడవటంచ దేవాలయ జాతర ఏర్పాట్లు, రైతులు యూరియా కొరకు యాప్ ద్వారా బుకింగ్ చేయుట తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి శాఖలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణాను సిసి కెమెరాల ద్వారా నిఘా పెట్టాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించినట్లయితే తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి రిమాండ్ చేయాలని స్పష్టంచేశారు. ఇసుక రవాణాకు నంబర్లు లేని వాహనాలకు అనుమతి లేదని, డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. ఇసుక నియోజకవర్గ ప్రజల అవసరాలకే వినియోగించాలని జిల్లా దాటి ఇసుక తరలించరాదని తెలిపారు. ట్రాక్టర్ల ద్వారా మాత్రమే రవాణా చేయాలని, ఇసుక తవ్వకాల్లో యంత్రాలు వాడకూడదని, మనుషులను వినియోగించాలన్నారు. అక్రమ నిల్వలు గుర్తించిన వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను కూపన్ల విధానంలో సరఫరా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తప్పుడు పత్రాలు సమర్పించినట్లయితే సంబంధిత వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుకపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు సమన్వయంతో పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. ఇసుక కొరకు గృహనిర్మాణ శాఖ ద్వారా నివేదిక ఇవ్వాలని సూచించారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల అవసరాలకు ఇసుక అందేలా చూడాలని, బయటకు తరలింపును పూర్తిగా అరికట్టాలని అన్నారు. పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను సిద్ధం చేసి అదనపు ఇసుక సరఫరాను నియంత్రించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తే తక్షణమే కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేసి రిమాండ్ చేయాలని ఆదేశించారు. 25 నుండి ప్రారంభం కానున్న



కొడవటంచ దేవాలయ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య చర్యలు, తాగునీరు, ఆరుగుదొడ్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. యూరియా గురించి మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మైనింగ్ ఏడి జయరాజ్, టీజీఎండిసి పిఓ రామకృష్ణ, నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం మూడు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు.

అందులో భాగంగా మంగళవారం నిర్వహించిన మూడవ చివరి విడతలో వర్ధన్నపేట, పర్వతగిరి, నెక్కొండ నల్లబెల్లి మండలాలకు చెందిన సర్పంచులకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక భూమికి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధీ దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల వసూలు అంశాలను పర్యవేక్షించాలన్నారు. గ్రామాల్లో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీ రాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ గవర్నెన్స్‌కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డీపీవో కల్పన, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు

**విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి**

**సీఎస్ రామకృష్ణారావు6**



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని స్పష్టం చేశారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 18 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 4158 మంది, 2వ సంవత్సరం లో 4129 మంది, మొత్తం (8287) మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 తరగతి పరీక్షలకు 45 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 8157 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు.

ఇంటర్, 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ)అనిల్ కుమార్, విజయలక్ష్మీ, డీఈఓ రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, జిల్లా వైద్యాధికారి డా రవి రాథోడ్, ఆర్టిఓ క్రిష్ణవేణి, ఆర్టీసీ డిఎం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, ఎస్ఎస్సీ తరగతి పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు

**విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించాలి**

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



ములుగు జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ మరియు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి కార్యదర్శి డా యోగితా రాణా, కృష్ణ ఆదిత్య, నికోలస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్, 10వ తరగతి పరీక్షల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలలు, సమగ్ర శిక్షా అభియాన్ తదితర అంశాలపై సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు, పోలీసు బందోబస్తు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడానికి అనుమతి లేదని, పకడ్బందీ తనిఖీ అనంతరం విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని స్పష్టం చేశారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. ప్రత్యేకించి దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, సమగ్ర శిక్షా అభియాన్ అమలు పురోగతిని సమీక్షిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అధికారులు కృషి చేయాలని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు. ములుగు జిల్లా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ సమావేశపు గది నుంచి జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు 10 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరంలో 1981 మంది, ద్వితీయ సంవత్సరం లో 1860 మంది మొత్తం 3841 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు నిర్ణీత సమయం కంటే. ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10 తరగతి పరీక్షలకు 20 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 3290 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి ఐ ఈ ఓ, డీఈవో, ఎస్పీడీసీఎల్ డి ఈ డిటిఓ, టీజీఎస్ఆర్టిసి డిఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొమ్మాల జాతర బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ సమీక్ష



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కలెక్టరేట్ లో మంగళవారం గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 3 నుంచి మార్చి 8 వరకు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్, ఆరోగ్య, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ, పౌర సంబంధాల, అగ్నిమాపక తదితర శాఖలు సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ అలంకరణలు, చలువ పందిళ్లు, క్యూ లైన్లు, త్రాగునీటి సదుపాయం, అన్నదాన కార్యక్రమాలు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, వైద్య శిబిరాలు, శానిటేషన్ చర్యలు సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జాతర ప్రాశస్త్యాన్ని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు జిల్లా పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారిని సూచించారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీవో సుమ, గీసుకొండ తహసీల్దార్ రియాజుద్దీన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు లాప్ ట్యాప్ ల పంపిణీ

**పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ఐదుగురు దివ్యాంగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా ల్యాప్ ట్యాప్ లను మంగళవారం పంపిణీ చేశారు. జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు దివ్యాంగులకు ల్యాప్ ట్యాప్ లను ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి విశ్వజ, సామాజిక వేత్త ఈ. వి. శ్రీనివాస్ రావు, ఎఫ్ ఆర్వో రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# మెపా జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్ మాతృ వియోగం

**తాళ్ల సుగుణకు మెపా నివాళి**

**వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్**



వరంగల్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్ ముదిరాజ్ మాతృమూర్తి తాళ్ల సుగుణ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వారి స్వగ్రామం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చంద్రయ్య పల్లిలో మృతి చెందారు. ఈ సందర్భంగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ మరియు వివిధ జిల్లాల కమిటీల బాధ్యులు సుగుణకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రవీందర్ తల్లి మరణం బాధాకరమని అన్నారు. రవీందర్ కుటుంబానికి మెపా అండగా ఉంటుందని తెలిపారు.ఎవరికి ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ సహకారం అందించే రవీందర్ కుటుంబానికి ఇలాంటి బాధాకరమైన పరిస్థితి రావడం శోచనీయమన్నారు. నివాళులర్పించిన వారిలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్, పాండవుల రామకృష్ణ, పాండవుల రామకృష్ణ,దండు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ట్రాన్స్ జెండర్స్ కి ఉపాధి, పునరావాస పథకం దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద రూ. 75,000 చొప్పున మొత్తం 3 యూనిట్ లకు 2,25,000 రూపాయలు 100 శాతం సబ్సిడీ మీద జిల్లాకి కేటాయించడం జరిగింది. కావున జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానించబడనైనది. దరఖాస్తు పత్రాన్ని షుషు.షుంంష్.వశ్రీఖఅస్త్రుఖుఖు.స్త్రశీజ.ఱఅ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు. అర్హులు కింద తెలిపిన ధ్రువపత్రాలతో తేదీ: 27-02-2026 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్స్ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ -- మహబూబాబాద్ రూమ్ నెంబర్ 2 నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం. సభిత ఒక ప్రకటనలో తెలిపారు.

**ఈ పథకం కింద అర్హులు**

1. సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు పత్రం మరియు గుర్తింపు కార్డు ఉండాలి.
2. వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి.
3. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలలో రూ. 2.00 లక్షలకు మించకూడదు.
4. అభ్యర్థులు గత (5) సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ నుండి గానీ, మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గానీ సబ్సిడీని పొంది ఉండకూడదు.
5. ఒక కుటుంబానికి (5) సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే పరిమితం చేయబడుతుంది.
6. ఈ పథకాన్ని పొందిన లబ్ధిదారులు తదుపరి (5) సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి అర్హులు కారు.
7. సాంకేతిక అర్హతలు ఉన్న మరియు/లేదా సంబంధిత కార్యకలాపంలో గణనీయమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
8. ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
9. విద్యార్హత పత్రములు ఏవైనా మరియు (02) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

**కెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాంచంద్రం**





హనుమకొండ కేయు, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా ముఖ్యతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రాంచంద్రం హాజరై టోర్నమెంట్ నీ ప్రారంభించడం జరిగింది. అనంతరం రిజిస్ట్రార్ రాంచంద్రం మాట్లాడుతూ విద్యార్థుల చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని అన్నారు విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచిపేరుతేవాలన్నారు. విద్యార్థలు ఎలాంటి గొడవలు కాకుండా జరగకుండా టోర్నమెంట్ ఆడాలని విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ఏభిఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు అడ్డ రాజేష్ ప్రధాన కార్యదర్శి నర్సింహులు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప భరత్ ఏభిఎస్ఎఫ్ నాయకులు వేణు ప్రణయ్ కిరణ్ మధు విజయ్ శ్రీకాంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు

### జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన సీఎస్

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఐఈవో గోపాల్, డీఈవో గిరిరాజ్ గౌడ్, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలకు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్ పటిష్టంగా ఉండేవిధంగా సీపీలు, ఎస్పీలు చర్యలు చేపట్టాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించవద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. ఎటువంటి అనుమానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలని, కనీస సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా అడిగిన అంశంపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరాలు వెల్లడించారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ , జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య , జిల్లా రవాణాశాఖ అధికారి వేణుగోపాల్, పరకాల మునిసిపల్ కమిషనర్ అంజయ్య, కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కాజీపేట ఆర్వోబీ, ఇందిరమ్మ ఇండ్లు, హనుమకొండ కాజీపేట తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలకు స్థలాల గుర్తింపు, బీసీ భవన్, వెల్ నెస్ సెంటర్ లో వైద్యులు, సిబ్బంది కొరత, ఇతరత్రా అంశాలు, వడ్డేపల్లిలో నిర్మాణంలో ఉన్న ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తదితర అభివృద్ధి పనుల పురోగతి పై ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు కు తెలియజేశారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు చేయాలని, కొత్తగా ఇండ్లు నిర్మించుకునే వారికి ప్రొసీడింగ్స్ ఇవ్వాలని గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్దార్థ నాయక్ కు సూచించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. నిరుపేదలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చిన్న చిన్న కారణాలతో బిల్లులు చెల్లించడం లేదని, అధికారులు బిల్లులు చెల్లింపులు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ, కాజీపేట మండలాల తహసీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలకు కోసం స్థలాలు గుర్తించాలని తహసీల్దార్లను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కు ఉన్న అవకాశాలు పరిశీలించాలని డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహ స్వామి, జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బేబీ మౌనిక పాపకు న్యాయం చేయాలి

## రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



భూపాలపల్లి, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లాలో రజక సంఘం ఆధ్వర్యంలో బేబీ మౌనిక పాపకు న్యాయం చేయాలని కోరుతూ భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు పార్టీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ అమాయక చిన్నారి బేబీ మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులకు వెంటనే కఠిన శిక్షలు విధించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి ఉరిశిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలంటే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా బీసీలకు కూడా ప్రత్యేక అట్రాసిటీ చట్టం తీసుకురావాలని ఆయన కోరారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు ఐక్యమై రాజ్యాధికార సాధన దిశగా కదిలితే అగ్రకులాల ఆధిపత్యానికి ముగింపు పలుకవచ్చని తెలిపారు. అలాగే బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏ బహుజన బిడ్డపై అన్యాయం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు పూర్తిగా కల్పించాలి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 24 తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో మంగళవారం రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రానా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హైదరాబాద్ నుండి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సీసీటీవీ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను చురుకుగా పనిచేయించేలా చర్యలు తీసుకోవాలని, చీఫ్ సూపరింటెండెంట్లు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వర్తించాలని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల బయట విద్యార్థులు, సిబ్బంది సౌకర్యార్థం క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి సెక్షన్ ను అమలు చేయాలని అన్నారు. పరీక్షావ కేంద్రాల వద్ద అవసరమైన కిట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన ఫర్నిచర్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలో రేపటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 25, 2026 నుండి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్షలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 18,685 మంది విద్యార్థులు హాజరుకానుండగా, 37 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రపరిచే ప్రక్రియలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు కల్పించినట్లు తెలిపారు. మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు నిర్వహించనున్న పదో తరగతి (రూజ) పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సదుపాయాల కల్పన కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సాధారణ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడనున్నాయని చెప్పారు. జిల్లాలో 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు నమోదు కాగా, మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయం, తాగునీరు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విధుల్లో పాల్గొనే అధికారులు తప్పనిసరిగా తమ ఐడీ కార్డులు ధరించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఫోన్ లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఇంటర్, పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సమన్వయంతో, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడేట్ అధికారి వెంకటేశ్వర్లు ,వైద్య శాఖ అధికారి తుకారాం రాతోడ్,డి పి ఓ సుధీర్, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సుజాత,రవాణా శాఖ అధికారి,టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సులోచనరాణి ,ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



ఐనవోలు, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామ 11వ వార్డు సభ్యులు బరిగెల స్వామి గారి తండ్రిగారైన కొమ్మాలు మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం పున్నెలు నుంచి పంథిని రైతుల కోసం రోడ్డు పనులు జరుగుతుండగా స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, జేబీఎం జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, బండి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, యాకర సాంబయ్య, సమ్మెట రాజు, చిర్ర శ్రీనివాస్, మేకల సుధాకర్, బరిగెల ప్రసాద్, మేకల ప్రశాంత్, గద్దెల సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల వేగవంతానికి విభాగాల సమగ్ర సమీక్ష

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో ఈరోజు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రోడ్ ఉ బిల్డింగ్స్ శాఖ, ITDA, ట్రైబల్ వెల్ఫేర్ (TS), పబ్లిక్ హెల్త్ శాఖ, తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీకి చెందిన అధికారులతో సమీక్ష చేపట్టారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, పెండింగ్‌లో ఉన్న పనులు ఏవి, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతి శాఖ అధికారి తమ పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశిస్తూ, నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని కఠినంగా ఆదేశించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సమీక్ష కొనసాగిందని తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన జుజులు, ఐజులు మరియు ూజులు పాల్గొన్నారు.

# సీఎం కప్ విజయాలు జిల్లాకు గర్వకారణం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఐడీఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పతక విజేతలను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడాకారులు సాధించిన 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలోనే 31 పతకాలు సాధించడం జిల్లాలో క్రీడా అభివృద్ధి దిశగా సానుకూల పరిణామమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు కూడా సమానంగా ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని కలెక్టర్ అన్నారు. క్రీడలు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత పొందాలని, పాఠశాల స్థాయిలోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. క్రీడాకారుల విజయాలలో కోచ్‌లు, శిక్షకులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారుల సహకారం ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించేలా అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కొమరారం వెంకటనారాయణ (ఏఎస్ఓ, ట్రైబల్ వెల్ఫేర్), బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, టైక్వాండో సెక్రటరీ రమేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మంజిలాల్ (పీడీ), నాగలక్ష్మి (పీడీ), చైతన్య (పీడీ), వాసు, నాగేందర్, నాగరాజు, మాలికార్జున్, గిరిప్రసాద్, కావేటి రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కలెక్టర్

**టార్గెట్.. ఆరోగ్య జనగాం**
**30 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి స్క్రినింగ్**
**మధుమేహం, అధిక రక్తపోటు బారిన పడకుండా చర్యలు**
**యుక్త వయసు లోనే అడ్డుకట్ట**
**సమన్వయముగా పని చేయాలి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం జిల్లా, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఆరోగ్య జనగాం కార్యక్రమాన్ని ఆదర్శ ప్రజారోగ్య కార్యక్రమంగా తీర్చిదిద్ది, జనగాం జిల్లాను మధుమేహం, అధిక రక్తపోటు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కట్టుబడి ఉండాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కోరారు. ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయడం, నిరోధక, ప్రోత్సాహక ఆరోగ్య సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందించడం లక్ష్యంగా జిల్లాలో తొలిసారిగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వినూత్న ఆరోగ్య కార్యక్రమం "ఆరోగ్య జనగాం" కి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ను డి



ఏం ఎచ్ ఓ తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లాలో ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి పీూణాలు, సర్పంచ్‌ల సహకారం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వారు సమన్వయంతో పనిచేసి గ్రామ స్థాయిలో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. 30 సంవత్సరాల పై బడి ఉన్న ప్రతీ ఒక్కరిని హైపర్ టెన్షన్, దయాబెటీస్ స్క్రినింగ్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. ముందస్తుగా వాటిని గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా భవిష్యత్ లో చాలా మందిని ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడవచ్చన్నారు. ఈరోజు ఈ కార్యక్రమ ప్రారంభం సందర్భంగా జిల్లా లోని అన్ని పీహెచ్సి ల వైద్య అధికారులకు స్క్రినింగ్ కి సంబందించిన అవగాహన కల్పించి అలాగే క్షేత్ర స్థాయిలో తీసుకోవాలిసిన చర్యలను తెలిపారు. ఎంపీడీఓ లు, వైద్య తదితర శాఖల అధికారులు

మండల స్థాయి లో సమావేశాలను ఏర్పాట్లు చేసి స్క్రినింగ్ సంబందించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని గ్రామాల వారీగా షెడ్యూల్ లను రూపొందించుకోవాలన్నారు. ముందుగా ప్రతీ గ్రామం వారీగా రోజుకి 100 మంది చొప్పున స్క్రినింగ్ చేయాలనీ ఆతరువాత మార్చ్ 2 నుండి ఏప్రిల్ 30 వరకు ఈ కార్యక్రమం ద్వారా ప్రెగ్నెంట్, యూత్ యుక్త వయస్సు ఉన్న వారికి స్క్రినింగ్ పూర్తి చేసి వారికి హెల్త్ కార్డు లను అందించాలన్నారు. అంతే కాకుండ వారు ఎప్పటికి మధుమేహం, అధిక రక్త పోటు బారిన పడకుండా తీసుకోవలిసిన ఆహారం అలవాట్లను, యోగ లాంటి సాధనల మీద అవగాహన కల్పించాలన్నారు. ఈ ఓరియంటేషన్ సమావేశానికి ఐ=ణూ వసంత , జిల్లా పంచాయతీ అధికారి నవీన్, జిల్లాలోని వైద్య అధికారులు, మీాన్రులు, పీహెచ్సీ సూపర్వైజర్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# జల జగడాలకు చర్చలే పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

కంటే చర్చల ద్వారానే శాశ్వత పరిష్కారాలు సాధ్యమని, ప్రజా ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని పలువురు మేధావులు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. దేవాదుల సాక్షిగా కృష్ణా, గోదావరి జలాల సాధనలో వివాదమా, పరిష్కారమా అంటే తాము పరిష్కారం కోరుకుంటామని అన్నారు. చర్చలా, పంచాయితీనా అంటే తాము చర్చలే కోరుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరుడికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందివ్వడమే తమ ప్రభుత్వం ముందున్న టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.



**రాజీలేని పోరాటం చేస్తాం.. సీఎం రేవంత్**

ఇటీవల దేవాదుల ప్రాజెక్టు సందర్శన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కృష్ణా, గోదావరి నదుల నీటి వాటా విషయంలో రాష్ట్రాల మధ్య తలెత్తే అభిప్రాయ భేదాలను పంచాయితీల ద్వారా కాకుండా, స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకుంటామని అన్నారు. జలాల సాధనలో రాజీలేని పోరాటం చేస్తూనే, సామరస్యానికి పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు.

**రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాలు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల వివాదాలు ప్రధానంగా కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ చుట్టూనే తిరుగుతున్నాయి. విభజన చట్టం ప్రకారం తాత్కాలికంగా ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలను కేటాయించారు. అయితే, తమకు సమాన వాటా కావాలని తెలంగాణ మొదటి నుంచీ డిమాండ్ చేస్తోంది. కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి బృజేష్ కుమార్ నేతృత్వంలోని ట్రైబ్యునల్ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు చేయాలని తెలంగాణ కోరుతోంది. ఇక శ్రీశైలం, నాగార్జున సాగర్ డ్యామ్‌ల నిర్వహణ ఎవరి పరిధిలోకి రావాలనే దానిపై తరచుగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఇటీవల కేంద్రం వీటిని కేఆర్ఎంబీ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించింది. అదేవిధంగా గోదావరిలో నీటి లభ్యత ఎక్కువగా ఉన్నప్పటికీ, ప్రాజెక్టుల నిర్మాణంపై అభ్యంతరాలు ఉన్నాయి. తెలంగాణ నిర్మిస్తున్న కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల వల్ల తమకు వచ్చే నీటి ప్రవాహం తగ్గుతుందని ఏపీ, అలాగే ఏపీ చేపట్టిన పోలవరం ఎత్తు, ముంపు ప్రభావంపై తెలంగాణ ఇలా పరస్పరం అభ్యంతరాలు లేవనెత్తుతున్నాయి. తాజాగా, ఏపీ ప్రభుత్వం తలపెట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై కూడా తెలంగాణ ప్రభుత్వం కేంద్ర జలశక్తికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# కేరళంగా రాష్ట్రం పేరు మార్పుకు ఆమోదం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కేరళ రాష్ట్రం పేరును కేరళగా మార్చే ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం మంగళవారం ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం తర్వాత మీడియాకు సమాచార మరియు ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ కేబినెట్ ఆమోదం పొందిన తర్వాత, భారత రాష్ట్రపతి కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026 అనే బిల్లును తన అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి కేరళ రాష్ట్ర శాసనసభకు నివేదిస్తారని అన్నారు. 'కేరళ రాష్ట్ర శాసనసభ అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత, భారత ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని మరియు కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చడానికి కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026ను పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి సిఫార్సును పొందుతామని మంత్రి చెప్పారు. కేరళ రాష్ట్రం పేరును కేరళగా మార్చడానికి 2024 జూన్ 24న కేరళ శాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించిందని ఆయన అన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్ మరియు జార్ఖండ్‌లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేసే మూడు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం తొమ్మిది వేల 72 కోట్ల రూపాయలు మరియు 2030-31 నాటికి పూర్తవుతుంది. ఈ ప్రాజెక్టులు గోండియా-జబల్‌పూర్ రైల్వే లైన్‌ను రెట్టింపు చేస్తున్నాయని, బీహార్‌లోని పునారఖ్ మరియు కియుల్ మధ్య మూడవ మరియు నాల్గవ లైన్‌లను మరియు జార్ఖండ్‌లోని గమ్హారియా మరియు చండిల్ మధ్య మూడవ మరియు నాల్గవ లైన్‌లను కూడా జోడిస్తున్నాయని శ్రీ వైష్ణవ్ అన్నారు. ఇది భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను సుమారు 307 కిలోమీటర్లు పెంచుతుందని ఆయన అన్నారు. శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సివిల్ ఎన్‌క్లేవ్ అభివృద్ధికి 1,677 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రతిపాదించబడిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి చెప్పారు. కాశ్మీర్ లోయలో విమానయాన మౌలిక సదుపాయాలు మరియు కనెక్టివిటీని బలోపేతం చేయడంలో ఇది ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పరిధిలో భద్రతా సిబ్బంది కోసం బ్యారక్‌ల నిర్మాణం కూడా ఉందని శ్రీ వైష్ణవ్ అన్నారు. ఈ ప్రాజెక్టు 73 ఎకరాల్లో విస్తరించి ఉందని ఆయన అన్నారు.



గుజరాత్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క గిఫ్ట్ సిటీ నుండి షాపూర్ వరకు ఉన్న ఉత్తర-దక్షిణ కారిడార్ విస్తరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇది 3.33 కిలోమీటర్ల పొడవు ఉంటుందని మరియు మూడు ఎలివేటెడ్ స్టేషన్లను కలిగి ఉంటుందని శ్రీ వైష్ణవ్ చెప్పారు. ఈ ప్రాజెక్ట్ సుమారు నాలుగు సంవత్సరాలలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం వెయ్యి 67 కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది. మహారత్న సీపీఎస్ఈ లకు అధికారాల అప్పగింతపై ఉన్న మార్గదర్శకాల నుండి పవర్ గ్రిడ్ కి అదనపు ప్రతినిధి బృందాన్ని కేబినెట్ ఆమోదించిందని మంత్రి చెప్పారు. ఈక్విటీ పెట్టుబడి పరిమితిని అనుబంధ సంస్థకు ఐదు వేల కోట్ల రూపాయల నుండి ఏడు వేల 500 కోట్ల రూపాయలకు పెంచడం ద్వారా ఈక్విటీ పెట్టుబడి పరిమితిని అనుబంధ సంస్థకు ఏడు వేల 500 కోట్ల రూపాయలకు పెంచాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ఆమోదం పవర్ గ్రిడ్ తన ప్రధాన వ్యాపారంలో తన పెట్టుబడిని విస్తరించడానికి మరియు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని తరలించడానికి మద్దతు ఇవ్వడానికి వీలు కల్పిస్తుందని, శిలాజ ఆధారితం కాని వనరుల నుండి 500 గిగా వాట్ల లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. 2026-27 మార్కెటింగ్ సీజన్‌కు ముడి జనుము కనీస మద్దతు ధరల ఎంఎస్పి ని క్యాబినెట్ ఆమోదించిందని శ్రీ వైష్ణవ్ అన్నారు. 2026-27 సీజన్‌కు ముడి జనుము (ఎణ-3 గ్రేడ్) యొక్క ఎంఎస్పి క్వింటాలుకు ఐదు వేల 925 రూపాయలుగా నిర్ణయించబడిందని ఆయన అన్నారు. దీని వలన అఖిల భారత సగటు ఉత్పత్తి వ్యయం కంటే 61.8% రాబడి లభిస్తుందని మంత్రి అన్నారు. 2026-27 మార్కెటింగ్ సీజన్‌కు ముడి జనుము యొక్క ఎంఎస్పి మునుపటి మార్కెటింగ్ సీజన్ 2025-26 కంటే క్వింటాలుకు 275 రూపాయలు పెరిగిందని ఆయన అన్నారు. సేవా తీర్థాన్ని సున్నితమైన, జవాబుదారీతనం మరియు పౌర కేంద్రీకృత పాలనకు ప్రపంచ ఉదాహరణగా మార్చడానికి కేంద్ర మంత్రివర్గం ఈరోజు తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈరోజు సేవా తీర్థంలో జరిగిన మంత్రివర్గ తొలి సమావేశంలో తీసుకున్న సేవా సంకల్ప్ తీర్మానంలో, 2047 నాటికి భారతదేశాన్ని సంపన్నమైన, సామర్థ్యం గల మరియు స్వావలంబన కలిగిన దేశంగా మార్చే ప్రయాణంలో, ఈ ఆవరణ జాతీయ ఆకాంక్షలకు శక్తివంతమైన కేంద్రంగా పనిచేస్తుందని మంత్రివర్గం నిర్ణయించిందని శ్రీ వైష్ణవ్ అన్నారు. సేవా తీర్థంలో తీసుకునే ప్రతి నిర్ణయం 1.4 బిలియన్ పౌరుల పట్ల సేవా స్ఫూర్తితో ప్రేరణ పొంది, జాతి నిర్మాణం యొక్క విస్తృత లక్ష్యంతో అనుసంధానించబడుతుందని కేంద్ర మంత్రివర్గం తన సంకల్పాన్ని పునరుద్ఘాటించింది. ఈ ప్రాంగణాల్లో తీసుకునే ప్రతి నిర్ణయం నాగరిక్ దేవో భవ అనే భావనతో ప్రేరణ పొందాలని కూడా తన సంకల్పాన్ని పునరుద్ఘాటించింది. సేవా తీర్థం యొక్క కొత్త శక్తి మరియు సంస్కరణ ఎక్స్‌ప్రెస్ యొక్క వేగవంతమైన వేగంతో, సమీప భవిష్యత్తులో ప్రపంచంలోని అగ్ర మూడు ఆర్థిక వ్యవస్థలలో భారతదేశ స్థానాన్ని పొందేందుకు ప్రభుత్వం తన నిబద్ధతను నెరవేరుస్తుందని మంత్రివర్గం దృఢంగా నిర్ణయించింది.

# సీబీఎస్ఈ పరీక్షల వేళ పాఠశాలలకు స్ట్రాంగ్ వార్నింగ్"

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రస్తుతం జరుగుతున్న పది, పన్నెండో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పాఠశాల యాజమాన్యాలకు, సబ్జెక్ట్ నిపుణులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది.




ప్రచారం కోసం కొన్ని విద్యాసంస్థలు పరీక్ష జరుగుతుండగానే లేదా ముగిసిన మరుక్షణమే ప్రశ్నాపత్రం విశ్లేషణ పేరుతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న తీరుపై బోర్డు మండిపడింది. పరీక్ష కొనసాగుతున్న సమయంలో ప్రశ్నాపత్రం బయటకు రావడం అసాధ్యమని, ఒకవేళ ఎవరైనా విశ్లేషణలు జరిపితే దానిని స్కామ్ లేదా ఫేక్ అనాలసిస్గా పరిగణిస్తామని బోర్డు స్పష్టం చేసింది. ఇటువంటి తప్పుడు పద్ధతులకు పాల్పడే పాఠశాలలు, నిపుణులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని బోర్డు ఉన్నతాధికారులు హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యాపించే తప్పుడు వార్తలు, ప్రశ్నాపత్రాల లీకేజీ పుకార్ల విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సీబీఎస్ఈ సూచించింది.

# అసెంబ్లీలో తేల్చుకుందాం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నా అసెంబ్లీలో గోదావరి జలాల మీద ఎంతసేపైనా చర్చిద్దాం ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. దమ్ముంటే కెమెరా తిప్పకుండా మైక్ కట్ చేయకుండా మాట్లాడే అవకాశం ఇవ్వాలి అని హరీష్ రావు సైతం సవాల్ చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి ఏమన్నారంటే?**

గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని నిన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే వివాదమే ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు కట్టి ఉంటే సమస్య ఉండేది కాదన్నారు. ఇకనైనా ప్రాజెక్టులు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలి. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగతా వాటిని పట్టించుకోలేదు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టుల నిర్మాణానికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉంది. మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదు. కాళేశ్వరం నిరుపయోగమైనా అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కేసీఆర్, హరీష్ రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు, తీర్పు ఇచ్చారు. పదేళ్లు వాళ్లేం చేశారో, ఈ ప్రభుత్వం ఏం చేసిందో సభలో చర్చిద్దాం. పదేళ్ల అనుభవంతో వాళ్లు సూచనలు చేస్తే స్వీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి చాలెంట్ చేసిన విషయం తెలిసిందే.

# చిప్పకూడు తినే రోజు దగ్గర్లోనే ఉంది

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): ఆదిలాబాద్ జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. జైలులో పెడితే బాల్క సుమన్ భయపడతాడని, మా నాయకులు భయపడతారని కాంగ్రెస్ వాళ్లు అనుకుంటున్నారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకు పోలేదు తెలంగాణ ఉద్యమం సమయంలో ఆరు నెలలు జైలులో ఉన్నాడు. మాకు ఇలాంటివేమీ కొత్త కాదు. కానీ ఒకటి మాత్రం పక్కా గుర్తుపెట్టుకో రేవంత్ రెడ్డి మళ్లీ నువ్వు చిప్పకూడు తినే సమయం ఖచ్చితంగా వస్తుంది' అని హాట్ కామెంట్స్ చేశారు.



**బట్టలు ఊడదీసి కొడతానన్నా కేసు పెట్టరా?**

'బాధ్యతలు తీసుకోగానే డీజీపీ శివధర్ రెడ్డి పెద్ద పెద్ద సినిమా డైలాగులు కొట్టిండు. రెడ్ బుక్ ఉండదు, పింక్ బుక్ ఉండదు, ఖాకీ బుక్ మాత్రమే ఉంటుందని. మరిప్పుడు ఖాకీ బుక్ ఎక్కడికి పోయింది?. మీ పోలీసులను యూజ్‌లెస్ ఫెలో అన్నా పోలీసుల బట్టలు ఊడదీసి కొడతానన్నా కేసులు ఎందుకు పెట్టడం లేదు?. రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది కాబట్టి వాళ్లకు ఒక నీతి, ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మాకు మరో నీతా?. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదు. రెండు సంవత్సరాల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. ఖచ్చితంగా మీ అరాచకాలకు తగిన శిక్షను అనుభవిస్తారు. ఈరోజు చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రతీ ఒక్కరినీ వదిలిపెట్టకుండా ఎక్కడున్నా పట్టుకొని ఖచ్చితంగా శిక్షిస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

# మావోయిస్టు పార్టీకి భారీ షాక్

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, బడే చొక్కారావు, నూనె నర్సింహారెడ్డి తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిని డీజీపీ శివధర్ రెడ్డి మీడియా ముందు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణకు చెందిన 11 మంది మాత్రమే అజ్ఞాతంలో పని చేస్తున్నారని చెప్పారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి ప్రస్తుతం అడవుల్లో లేరని మాకున్న సమాచారం అని చెప్పారు. ఆయన బయట ఎక్కడో షెల్టర్ తీసుకుంటున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇక పసునూరి నరహరి అలియాస్ సంతోశ్ ప్రస్తుతం జార్ఖండ్‌లో మావోయిస్టు పార్టీ టెక్నికల్ డిపార్ట్ మెంట్ ఇన్‌చార్జ్‌గా ఉన్నారని, ముక్కిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్ ఒడిశా స్టేట్ కమిటీ మెంబర్, శేఖర్ అలియాస్ మంగ్తు, జోడి రత్నాబాయ్ అలియాస్ సుజాత(గణపతి భార్య), నక్క సుశీల అలియాస్ రేలా, అనిల్ కుమార్ అలియాస్ భగత్ సింగ్, రంగబోయిన భాగ్య అలియాస్ రూపి, కాశిపోగు భవాని అలియాస్ సుగుణ, కుజం ఇరవల్ ఈ 11 మంది త్వరగా అజ్ఞాతం వీడి బయటకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో మొదలైన మావోయిస్టు ఉద్యమం ఆఖరి దశకు వచ్చిందన్నారు. ఈ పరిణామంతో ఆ పార్టీ అత్యున్నత స్థాయి సంస్థాగత నిర్మాణం, తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో చేరిపోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ నలుగురు అజ్ఞాతం వీడినట్లు తెలిపారు. వీరిపై ఉన్న మొత్తం 90 లక్షల నగదు రివార్డు డీడీ రూపంలో డీజీపీ అందజేశారు.

# జేఈఈ మెయిన్ పేపర్-2 ఫలితాలు విడుదల



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జేఈఈ మెయిన్ 2026 సెషన్-1 పేపర్-2 ఫలితాలను ప్రకటించింది. ఈ ఫలితాల్లో సౌత్‌కు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఏడాది ఆర్కిటెక్చర్, ప్లానింగ్ విభాగాల్లో కేరళ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా ఇద్దరు విద్యార్థులు మాత్రమే 100 పర్సంటైల్ సాధించగా, ఆ ఇద్దరూ కేరళకు చెందిన వారే కావడం విశేషం. జనవరి 29న దేశవ్యాప్తంగా 426 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. అభ్యర్థులు తమ స్కోరు కార్డులను అధికారిక వెబ్‌సైట్ jeemain.nta.nic.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.


**100 పర్సంటైల్ సాధించిన టాపర్లు వీరే**

సూర్య తేజస్ ఎస్ పేపర్ 2ఎ విభాగంలో 100 పర్సంటైల్ సాధించి జాతీయ స్థాయిలో టాపర్‌గా నిలిచారు. గౌరీశంకర్ వి పేపర్ 2బీ విభాగంలో 100 పర్సంటైల్ స్కోరుతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. మహిళా అభ్యర్థుల విభాగంలో కూడా దక్షిణాది విద్యార్థినులే పైచేయి సాధించారు. బీఆర్క్ లో తమిళనాడుకు చెందిన నివందాతి వెంకటేశ్ 99.9955998 పర్సంటైల్‌తో మహిళా టాపర్‌గా నిలిచారు. బీ ప్లానింగ్ లో ఏంజెల్ ఎం. ఫెబిన్ 99.9335454 పర్సంటైల్‌తో అగ్రస్థానంలో నిలిచారు.

**సెషన్-2 రిజిస్ట్రేషన్‌కు రేపే ఆఖరు**

మరోవైపు, జేఈఈ మెయిన్ సెషన్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకునే గడువు ఫిబ్రవరి 25, 2026 తో ముగియనుంది. ఏప్రిల్ 2 నుండి ఏప్రిల్ 9 వరకు ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో (ఉదయం 9 - 12, మధ్యాహ్నం 3 - 6) పరీక్షలు నిర్వహించనున్నారు. దరఖాస్తు గడువు ముగిసిన వెంటనే అప్లికేషన్ సవరణ కోసం ఎన్‌టీఏ అవకాశం కల్పించనుంది.

# గర్భాశయ క్యాన్సర్‌పై కేంద్రం యుద్ధం




**14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్**

**ప్రాణాంతక క్యాన్సర్ నివారణకు టీకా**

**ఒక్క డోసుతోనే జీవితాంతం రక్షణ**

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. గర్భాశయ క్యాన్సర్ రాకుండా నివారించేందుకు 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్పీవి వ్యాక్సిన్ అందించాలని నిర్ణయించింది. సాధారణంగా బయట మార్కెట్‌లో ఈ వ్యాక్సిన్ ధర ఒక్కో డోసు సుమారు రూ. 3,927 వరకు ఉంటుంది. కానీ ప్రభుత్వ కార్యక్రమం కింద దీనిని బాలికలకు పూర్తి ఉచితంగా అందజేస్తారు. దీనివల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుంది. గతంలో రెండు లేదా మూడు డోసులు వేసుకోవాల్సి వచ్చేది. కానీ కొత్త శాస్త్రీయ ఆధారాల ప్రకారం, 14 ఏళ్ల వయసులో ఒక్క డోసు వేసుకున్నా గర్భాశయ క్యాన్సర్ కలిగించే వైరస్ నుండి జీవితాంతం బలమైన రక్షణ లభిస్తుందని తేలింది. అందుకే ప్రభుత్వం సింగిల్ డోస్ కార్యక్రమాన్ని చేపడుతోంది.

**ఉపయోగం ఏమిటంటే**

భారతదేశంలో మహిళలకు వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. ఏటా దాదాపు 80 వేల కొత్త కేసులు, 42 వేల మరణాలు నమోదవుతున్నాయి. ఈ క్యాన్సర్ ప్రధానంగా హెచ్పీవి వైరస్ వల్ల వస్తుంది. చిన్న వయసులోనే టీకా వేయడం వల్ల వైరస్ సోకకముందే శరీరం రోగనిరోధక శక్తిని పొందుతుంది. ఈ టీకా 2006 నుండి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉంది. ఇప్పటివరకు 50 కోట్ల డోసులు ఇచ్చారు, ఇంకా చాలా సురక్షితమైనది. ప్రభుత్వ ఆసుపత్రులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో ఈ టీకాలు వేస్తారు. టీకా వేసిన చోట ఏవైనా చిన్నపాటి ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్య సహాయం అందించేలా ఏర్పాట్లు చేశారు.

**తల్లిదండ్రులకు సూచన:**

మీ కూతురి భవిష్యత్తు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, 14 ఏళ్లు నిండిన ప్రతి బాలికకు ఈ టీకా వేయించాలని ప్రతి తల్లిదండ్రులను ప్రభుత్వం కోరుతోంది. మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుంది.

# నగర వికాసానికి పచ్చదనమే ప్రాణం

**పర్యావరణ పరిరక్షణపై అధికారుల ఉద్ఘాటన**

**శాస్త్రీయ పద్ధతుల్లో వృక్షావరణ గణన**




హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): వాతావరణ మార్పులను ఎదుర్కొనే దిశలో పట్టణ భూభాగాల ప్రాముఖ్యత అత్యంత కీలకమని ఐఎఫ్ఎస్ వి. కృష్ణ, పేర్కొన్నారు. వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ నగరంలో పచ్చదనం మారుతున్న పరిస్థితిపై ఆయన విశ్లేషణ చేశారు. రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ సాంకేతిక పరిజ్ఞానాల సహాయంతో భూఉపయోగ మార్పులను గుర్తించడం, వృక్షావరణ నష్టాన్ని అంచనా వేయడం, సుస్థిర పట్టణ ప్రణాళికకు శాస్త్రీయ ఆధారాలు సమకూర్చడం సాధ్యమని వివరించారు. స్థిరమైన పచ్చదనం వ్యూహాలు వాతావరణ అనుకూల పట్టణాభివృద్ధికి దోహదపడతాయని స్పష్టం చేశారు. ఐఎఫ్ఎస్ సి. అచలేందర్ రెడ్డి, (విరమణ), మాజీ చైర్మన్, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ అవసరాన్ని రేఖాంకించారు. నిజమైన అభివృద్ధి చెట్లను నరికివేయడం కాదని, చెట్లను నాటడమేనని పేర్కొన్నారు. శాస్త్రీయ వన సంరక్షణ సుస్థిర అభివృద్ధి, సమర్థ విధాన రూపకల్పనలో కీలకమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి పరస్పర విరుద్ధాలు కావని, సమన్వయంతో ముందుకు సాగాలని ఉద్ఘాటించారు.

# విజన్ 2047 రోడ్ మ్యాప్

**2034 నాటికి 1 ట్రిలియన్**

**పెట్టుబడిదారులకు భరోసానిచ్చేలా అమలుకు కసరత్తు**

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని అంతర్జాతీయ పెట్టుబడులకు చిరునామాగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. పారిశ్రామికాభివృద్ధిని మరింత వేగవంతం చేస్తూ, పెట్టుబడిదారులకు భరోసా కల్పించేందుకు త్వరలోనే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0 విధానాన్ని తీసుకురానున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రోత్ ఎక్స్ 2026 సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పురోగతికి సంబంధించి ప్రభుత్వ రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించారు.

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ**

రాష్ట్ర వృద్ధి అనేది యాదృచ్ఛికంగా జరిగేది కాదని, అది పక్కా ప్రణాళికతో కూడిన ప్రక్రియ అని మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించిందని తెలిపారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదిగిందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల లక్ష్యంతో పని చేస్తుందన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**రాష్ట్ర అభివృద్ధికి త్రిముఖ వ్యూహం**



తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం క్యూర్ - ప్యూర్ - రేర్ అనే వినూత్న వ్యూహాన్ని అమలు చేస్తోందని శ్రీధర్ బాబు వివరించారు. అభివృద్ధిని కేవలం నగరాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల వరకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై స్పందిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి టెక్నాలజీలు పని సంస్కృతిని పూర్తిగా మార్చేశాయని మంత్రి అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రత్యేకంగా కంపెనీల కంటే బలమైన ఎకో సిస్టమ్‌కే ప్రాధాన్యత ఉంటుంది. అందుకే భవిష్యత్తు కోసం వేచి చూడకుండా ఆ భవిష్యత్తును మనమే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ఉన్నాం అని చెప్పారు. ప్రభుత్వం కేవలం అనుమతులు ఇచ్చే యంత్రాంగంలా కాకుండా పరిశ్రమలతో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర పురోగతిలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

# చట్టం తన పని తాను చేసుకుపోతుంది

**రెడ్ బుక్, పింక్ బుక్ డ్రామాలు కట్టిపెట్టాలి**

**కేటీఆర్ వ్యాఖ్యలకు ఎంపీ చామల ఘాటు కౌంటర్**



హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఎంపీ చామల మాట్లాడుతూ చట్టాల గురించి సీఎం రేవంత్ రెడ్డికి, డీజీపీ శివధర్ రెడ్డికి కేటీఆర్ చెప్పాల్సిన అవసరం లేదని మండిపడ్డారు. రెడ్ బుక్, పింక్ బుక్, ఖాకీ బుక్ గురించి కేటీఆర్ మాట్లాడాల్సిన అవసరం లేదని, ఖాకీ బుక్ ఎప్పటికీ ఉంటుందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పోలీసులను ఏ విధంగా వాడుకున్నారో స్వంత మీ చెల్లి చెప్పారు. ఇంటి అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారని కవిత చెప్పారు. అని విమర్శించారు. రెడ్ బుక్, పింక్ బుక్‌తో అధికారంలోకి వస్తామనే ఆలోచనలు కేటీఆర్ బంద్ చేయాలని సూచించారు. కేటీఆర్ లాగా మేము చట్టాన్ని చుట్టంలాగా వాడుకోవడం లేదని అన్నారు. మీ పదేళ్ల పాలన చూసి ప్రజలు మిమ్మల్ని పర్మినెంట్ గా ఇంటికి పంపించారని విమర్శించారు. మీ లాగా పోలీసులను అధికార దుర్వినియోగం కోసం మేము వాడటం లేదన్నారు. రాజ్యాంగం పై మాకు పూర్తి నమ్మకం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో చట్టం తన పని తాను చేస్తుందని వెల్లడించారు.

# తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

**భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంపై బండి కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కలు చేశారని రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఎంఐఎంకు బుద్ధిచెబుతామన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్లతో కలిసి మంగళవారం బండి సంజయ్ పాతబస్తి భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఈ ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్ గా మారుస్తామన్నారు. రాష్ట్రంలో హిందూ ధర్మం పరిరక్షణ కోసం పని చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఈ రెండు పార్టీలు ఎంఐఎం బూట్లు నాకుతూ బతుకుతున్నాయని ఇది ఓ బతుకేనా అని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీల్లో ఉన్న హిందూ నాయకులు ఆలోచించుకోవాలని తాను ఎవరిని రెచ్చగొట్టడం లేదని వాస్తవాలు చెబుతున్నానన్నారు. కెబినెట్ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై చర్చ జరగడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోయడానికి తప్ప దేనికి పనికిరారని విమర్శించారు.



**వాటిని పట్టించుకోవద్దు**

కాంగ్రెస్ పాలనలో ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. మా దేవాలయాలను కాపాడండి అంటూ మెజారిటీ హిందూ సమాజం బిచ్చం ఎత్తుకునే పరిస్థితి వచ్చిందని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలారా రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. సోషల్ మీడియాలో వచ్చే పనికిమాలిన విమర్శలను పట్టించుకోవద్దు. సనాతన ధర్మంపై, హిందూ దేవాలయాలపై దాడులను తిప్పికొట్టేందుకు మళ్లీ యుద్ధం మొదలుపెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. మన ధర్మ రక్షణకై సమర శంఖం పూరిద్దాం కాషాయ జెండా పట్టుకొని తరలిరండి రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుదామని పిలుపునిచ్చారు.

# సెమీస్‌కు ఇంగ్లండ్

## బ్రూక్ కెప్టెన్ ఇన్నింగ్స్..
## పాకిస్థాన్‌పై ఘనవిజయం



పల్లెకెలె: టీ20 ప్రపంచకప్‌లో మాజీ చాంపియన్ ఇంగ్లండ్ సెమీస్ బెర్తును ఖరారు చేసుకుంది. సూపర్-8 దశలో భాగంగా ఇదివరకే శ్రీలంకను ఓడించిన ఆ జట్టు.. మంగళవారం పల్లెకెలెలో జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో పాకిస్థాన్‌ను 2 వికెట్ల తేడాతో చిత్తుచేసి సెమీస్ చేరుకుంది. పాక్ నిర్దేశించిన 165 పరుగుల ఛేదనను ఆ జట్టు.. 19.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' హ్యారీ బ్రూక్ (51 బంతుల్లో 100, 10 ఫోర్లు, 4 సిక్సర్లు) సూపర్ సెంచరీతో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడి ఒంటిచేత్తో ఆ జట్టును సెమీస్‌కు చేర్చాడు.

పాక్ బౌలర్లలో షహీన్ అఫ్రిది (4/30), ఉస్మాన్ తారిఖ్ (2/31) రాణించినా బ్యాటింగ్, ఫీల్డింగ్ వైఫల్యాలతో ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాక్.. సాహిబ్‌జాదా ఫర్హాన్ (45 బంతుల్లో 63, 7 ఫోర్లు, 2 సిక్సులు), ఫకార్ జమాన్ (16 బంతుల్లో 25, 2 ఫోర్లు, 2 సిక్సులు) రాణించడంతో గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఇక ఈ ఓటమితో సెమీస్ చేరే అవకాశాలను పాకిస్థాన్ మరింత సంక్లిష్టం చేసుకుంది.

### కెప్టెన్ షో

మోస్తరు ఛేదనలో ఇంగ్లండ్ కూడా ఆరంభం నుంచే ఆపసోపాలు పడింది. షహీన్ అఫ్రిది వరుస ఓవర్లలో ఇంగ్లిష్ ఓపెనర్లను ఔట్ చేసి ఆ జట్టును దెబ్బకొట్టాడు. తొలి బంతికే ప్రమాదకర ఫిల్ సాల్ట్‌ను ఔట్ చేసిన అతడు.. మూడో ఓవర్లో బట్లర్ (2)నూ వెనక్కి పంపాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన ఇంగ్లండ్ సారథి క్రీజులో పట్టుదలగా ఆడినా అతడికి సహచరుల నుంచి మద్దతు కరువైంది. అఫ్రిదికి తోడు స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్ మాయతో ఆ జట్టు బెతెల్ (8), బాంటన్ (2), కరన్ (16) వికెట్లను నష్టపోయింది. అయినా బ్రూక్ మాత్రం పట్టు వీడలేదు. మిర్జా రెండో ఓవర్లోనే 76 మీటర్ల సిక్స్‌తో వేట మొదలుపెట్టిన అతడు.. నవాజ్ వేసిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో 4, 4, 6 బాది తన ఉద్దేశాన్ని చాటాడు.

ఒకపక్క పాక్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఇంగ్లండ్‌పై ఒత్తిడి పెంచినా కెప్టెన్ మాత్రం ఏకాగ్రత కోల్పోలేదు. 28 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. షాదాబ్ ఓవర్లో రెండు ఫోర్లు, ఓ సిక్స్‌తో 17 పరుగులు రాబట్టాడు. కరన్‌ను తారిఖ్ బోల్తా కొట్టించినా ఆల్‌రౌండర్ విల్ జాక్స్ (28) తో కలిసి ఆ జట్టును లక్ష్యం దిశగా నడిపించాడు. ఉస్మాన్ ఓవర్లో బౌండరీతో 90లలోకి వచ్చిన బ్రూక్.. అఫ్రిది 17వ ఓవర్లో 6,4తో తన కెరీర్‌లో తొలి టీ20 శతకాన్ని పూర్తిచేశాడు. శతకం తర్వాతి బంతికే అతడు ఔట్ అయ్యాడు. విజయానికి 5 పరుగులు అవసరమనగా నవాజ్ ఓవర్లో జాక్స్, ఓవర్టన్ నిష్క్రమించడంతో ఉత్కంఠ రేగినా ఆర్చర్ బౌండరీతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### ఫర్హాన్ ఒక్కడే..

పాక్ ఇన్నింగ్స్‌లో ఫర్హాన్ ఆటే హైలైట్. ఎప్పట్లాగే ఆ జట్టు ఒడిదొడుకులతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించినా ఫర్హాన్ క్రీజులో నిలిచి 'మెన్ ఇన్ గ్రీన్'కు మెరుగైన స్కోరును అందించగలిగాడు. ఆర్చర్ రెండో ఓవర్లో ఓపెనర్ సయీం అయూబ్ (7) మరోసారి నిరాశపరచగా డాసన్ మూడో ఓవర్లో కెప్టెన్ సల్మాన్ అఘా (5) కూడా అతడినే అనుసరించాడు. ఈ క్రమంలో బాబర్ ఆజమ్ (25)తో కలిసిన ఫర్హాన్ ధాటిగా ఆడే యత్నం చేశాడు. కానీ పవర్ ప్లే తర్వాత ఈ జోడీ సింగిల్స్‌కు పరిమితమవడంతో స్కోరు వేగం తగ్గింది. ఓవర్టన్ 11వ ఓవర్లో బాబర్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. అతడి స్థానంలో వచ్చిన ఫకార్ (23) రెండు బౌండరీలు, రెండు సిక్సర్లతో వేగంగా ఆడాడు. జాక్స్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లతో అర్ధ శతకాన్ని పూర్తిచేసిన ఫర్హాన్‌ను ఓవర్టన్ 16వ ఓవర్లో ఔట్ చేశాడు. అక్కడ్నుంచి పాక్ ఇన్నింగ్స్ గాడితప్పింది. ఫర్హాన్ నిష్క్రమించే సమయానికి 15.1 ఓవర్లలో 122/3గా ఉన్న పాకిస్థాన్, ఆ తర్వాత 4.2 ఓవర్లలో 43 పరుగుల వ్యవధిలోనే 6 వికెట్లు కోల్పోయింది.

### సంక్షిప్త స్కోర్లు

పాకిస్థాన్: 20 ఓవర్లకు 164/9 (ఫర్హాన్ 63, ఫకార్ 25, డాసన్ 3/24, ఓవర్టన్ 2/26);

ఇంగ్లండ్: 19.1 ఓవర్లకు 166/8 (బ్రూక్ 100, జాక్ 28, అఫ్రిది 4/30, ఉస్మాన్ 2/31)

# తుది జట్టులోకి అక్షర్!..
## కుటుంబ కారణాలతో ఇంటికి రింకూ



చెన్నై: టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నది. దక్షిణాఫ్రికా చేతిలో భారీ ఓటమి తర్వాత సెమీఫైనల్ బెర్తు అవకాశాలను కఠినంగా మారడంతో మిగిలిన రెండు మ్యాచ్‌లు టీమ్‌ఇండియాకు కీలకంగా మారాయి. జింబాబ్వేతో పోరు కోసం మంగళవారం భారత క్రికెటర్లు నెట్స్‌లో చెమటోడ్చారు. సఫారీలతో పోరులో తుది జట్టు కూర్పుపై తీవ్ర విమర్శలు రావడంతో మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్‌పటేల్ దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తున్నది. నెట్ సెషన్‌లో చాలాసేపు బౌలింగ్ చేయడం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తున్నది. మరోవైపు కుటుంబ కారణాల రీత్యా రింకూసింగ్ ఉన్నఫళంగా ఇంటికి వెళ్లాల్సి వచ్చింది. తన తండ్రి కాన్‌చంద్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో దవాఖానలో చేర్పించినట్లు జట్టు వర్గాలు పేర్కొన్నాయి. దీంతో జింబాబ్వే పోరుకు రింకూ అందుబాటులో ఉండేది అనుమానంగా మారింది. రింకూ స్థానంలో శాంసన్‌ను తీసుకుంటారా లేక కుల్దీప్‌యాదవ్‌కు బెర్తు దక్కుతుందా అన్నది తేలాల్సి ఉంది.


# డేవిడ్ మిల్లర్‌తో రీల్
## ఇన్‌ఫ్లూయర్స్‌పై విమర్శల దాడి

**న్యూఢిల్లీ :** సూపర్ 8 తొలి మ్యాచ్‌లో భారత జట్టు దారుణ ఓటమిని అభిమానులను జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ అవకాశాల్ని సంక్లిష్టం చేసిన పరాజయంపై మండిపడుతున్న ఫ్యాన్స్.. ఓ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను బెదిరింపులకు గురి చేశారు. ఇంతకూ ఆమెను ఎందుకు టార్గెట్ చేశారో తెలుసా.. అహ్మదాబాద్‌లో టీమిండియా ఓటమిలో కీలకమైన డేవిడ్ మిల్లర్ తో రీల్ చేసింది తను. ఇంకేముంది.. కొందరు అమెను ట్రోల్ చేస్తూ.. బెదిరింపులకు దిగారు. అత్యాచారం చేస్తామని, బొండంలా ఉన్నావని.. ఇలా బాడీషేమింగ్‌తో బాధ పెట్టారు. ఇవన్నీ భరించలేక తను ఈ రీల్‌ను తొలగించింది. అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 21న భారత్, దక్షిణాఫ్రికా తలపడగా.. ఆల్‌రౌండ్ షోతో సఫారీ టీమ్ 76 పరుగుల తేడాతో గెలుపొందింది. సమిష్టి వైఫల్యంతో ఓడిన టీమిండియా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. అసలే ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్‌కు ప్రొటీస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌తో ఇన్‌ఫ్లూయెన్సర్, ఆర్జే ప్రిన్సీ పారీక్ (ఖీఏ ఖసతినిఞా ఖజీసతీర) చేసిన రీల్ కనిపించింది. క్యాచ్ అనంతరం మిల్లర్‌తో మైదానంలో చేసిన రీల్‌ను సోషల్ మీడియలో పోస్ట్ చేసిన ప్రిన్సీ.. 'మిల్లర్ అద్భుతమైన బ్యాటర్ కదా.. మిల్లర్ మనమిద్దరం స్నేహితులం అనుకుంటున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ఆ రీల్ చూసిన కొందరు ఆమెను ట్రోల్ చేశారు. బొద్దుగా ఉన్న ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. అత్యాచారం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు మరికొందరు నెటిజన్లు. తనను లక్ష్యంగా చేసుకొని వస్తున్న ట్రోల్స్‌ను తట్టుకోలేక ఫేస్‌బుక్ నుంచి మిల్లర్ రీల్‌ను తొలగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఇన్‌స్టా వేదికగా ఆమె వెల్లడించింది. గతంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతోనూ ప్రిన్సీ రీల్ చేసి వైరలైంది. 'డేవిడ్ మిల్లర్‌తో తీసిన రీల్ వీడియోను ఫేస్‌బుక్ నుంచి తొలగించాను. గ్రాఫిక్ ఫొటోలు, అత్యాచార బెదిరింపులను.. బాడీషేమింగ్ కామెంట్లను భరించకలేక ఈ నిర్ణయం తీసుకున్నా. ప్రస్తుతం నన్ను నేను కోల్పోయినట్టుఅనిపించింది' అని బాధతో కూడిన మెసేజ్ పెట్టింది ప్రిన్సీ. మిల్లర్‌తో రీల్ చేసిందని ప్రిన్సీని టా÷-గ్గ్ం÷ట్ చేయడం భావ్యం కాదంటున్నారు పలువురు. 'ఆటగాళ్లకే కాదు అభిమానులకూ క్రీడా స్ఫూర్తి ఉండాల'ని కామెంట్లు పెడుతున్నారు కొందరు. ఇండియా మ్యాచ్ అనంతరం మిల్లర్‌తో ప్రిన్సీ చేసిన రీల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంకా ఉంది.




## లక్నో సూపర్ జెయింట్స్
# కొత్త లోగో..జెర్సీ విడుదల






**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 :** ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్ఠం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది. ర్‌పీఎస్‌జీ గ్రూప్ ఛైర్మన్, లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా తమ కొత్త లోగోపై ఏమన్నారంటే.. 'ఈ కొత్త లోగో మా ఫ్రాంచైజీ భావోద్వేగానికి సంబంధించినది. మొదటి రోజు నుంచి ఉత్రరప్రదేశ్, లక్నో ప్రజలు లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ హృదయాల్లో స్థానమిచ్చారు. అభిమానుల నమ్మకం, ప్రేమకు కృతజ్ఞతగా ఈ సింబల్‌ను రూపొందించాం. ఉన్నత స్థానానికి చేరాలనే మా కలకు గరుడ ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి గర్వపడే ప్రదర్శన చేయాలని కిరీటం సూచిస్తుంది. లక్నో ప్రాంత వైవిధ్యం, ద్రుఢత్వానికి ఏనుగు సంకేతం. ఈ లోగోను మార్పుకోసమే తీసుకురాలేదు. ఇదొక ప్రామిస్. లక్నో సిటీని, ఇక్కడి మూలాలను మేము ఎంతగా గౌరవిస్తామో ఈ లోగో చెప్పకనే చెబుతుంది. ప్రతి పరుగు, వికెట్, మైదానంలోని ప్రతి క్షణం.. అభిమానుల ఎమోషన్స్‌ను చూపిస్తాయి. ఈ కొత్త లోగో ఇకపై లక్నో జట్టు జెర్సీపై, కిట్లపై, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లోనూ కనిపించనుంది. మా ఫ్రాంచైజీ అధికారిక ప్రచార సంస్థలు.. కొత్త లోగోతో కొనసాగుతాయి' అని సంజీవ్ వెల్లడించారు.

# ఆసీస్‌దే తొలి వన్డే.. టీమ్‌ఇండియాకు పరాభవం




బ్రిస్బేన్: భారత్‌తో స్వదేశంలో ఇటీవలే ముగిసిన టీ20 సిరీస్‌లో ఓడిన ఆస్ట్రేలియా మహిళల జట్టు.. వన్డే సిరీస్‌ను మాత్రం విజయంతో ఆరంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మంగళవారం ఇక్కడ జరిగిన తొలి వన్డేలో హర్మన్‌ప్రీత్ కౌర్ సేనను 6 వికెట్ల తేడాతో ఓడించింది. బ్యాటింగ్ వైఫల్యంతో భారత్ ఓటమిని మూటగట్టుకుంది. మొదట బ్యాటింగ్ చేస్తూ 52 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన జట్టును స్మృతి మంధాన (58), హర్మన్‌ప్రీత్ (53) ఆదుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ తర్వాత తొలి మ్యాచ్ ఆడిన ప్రతీక దకౌట్ అవగా షెఫాలీ, జెమీమా, దీప్తి సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరారు. ఆఖర్లో కాశ్వీ గౌతమ్ (43) రాణించడంతో 48.3 ఓవర్లకు భారత్ 214 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ప్రత్యర్థి ఎదుట ఉంచగల్గింది. ఆసీస్ బౌలర్లలో ఆష్లీ గార్డ్‌నర్ (3/33), మేగన్ షట్ (2/42) రాణించారు. లక్ష్యాన్ని కంగారూలు 38.2 ఓవర్లలోనే పూర్తిచేశారు. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' బెత్ మూనీ (76), కెప్టెన్ అలిస్సా హీలి (50) అర్ధ శతకాలతో రాణించారు.

### అమ్మాయిల పొట్టిపోరు షెడ్యూల్ విడుదల.. గ్రూప్-1లోనే దాయాదులు

దుబాయ్: ప్రస్తుతం భారత్, శ్రీలంకలో జరుగుతున్న పురుషుల ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముగిసిన కొద్దినెలలకే అమ్మాయిల పొట్టి పోరు అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. ఇంగ్లండ్ ఆతిథ్యమివ్వనున్న ఈ టోర్నీని జూన్ 12 నుంచి జులై 05 దాకా నిర్వహించనుండగా ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ఐసీసీ తాజాగా విడుదల చేసింది. పదో ఎడిషన్‌గా జరుగబోయే ఈ మెగా టోర్నీలో మునుపెన్నడూ లేని విధంగా ఈసారి 12 జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి.

12 జట్లను రెండు గ్రూపులుగా విభజించగా భారత్.. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, దాయాది పాకిస్థాన్‌తో కలిసి గ్రూప్-1లో ఉంది. గ్రూప్-2లో వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ ఉన్నాయి. జూన్ 12 నుంచి 28 దాకా లీగ్ మ్యాచ్‌లు జరుగనుండగా జూన్ 30, జులై 2న 'ది ఓవల్'లో సెమీస్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. జులై 5న ప్రతిష్ఠాత్మక లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ ఫైనల్‌కు ఆతిథ్యమివ్వనుంది. జూన్ 14న భారత జట్టు.. పాకిస్థాన్‌తో ఆడబోయే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనున్నది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463